సాక్షి తిరుపతి

సోమవారం । 4 । ఆగస్టు । 2025



ఐసర్ స్నాతకోత్సవం రేపు

ఐసర్ ఆరో స్నాతకోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ సంతాను భట్టాచార్య తెలిపారు. - 8లో



అసమర్థ పాలనకు నిదర్శనం

స్కూళ్లు, హాస్టళ్లలోకి విద్యార్థి సంఘాల ప్రవే శాన్ని నిషేధించడం సర్కారు అసమర్థ పాలన కు నిదర్శనమని ఎస్ఎఫ్ఐ మండిపడింది. - 8లో



కేజీబీవీ విద్యార్థులను తీర్చిదిద్దాలి

కేజీబీవీ విద్యార్థులను మట్టిలో మాణిక్యాలుగా తీర్చి దిద్దాలని రాష్ట్ర విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దేవరాజు పిలుపునిచ్చారు. - 8లో

న్యూస్‌రీల్

యూరియా వెతలు తీరేదెప్పటికి?

- నేడు కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్న వైఎస్సార్‌సీపీ నేతలు

తిరుపతి అర్బన్: కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి రైతులకు కష్టాలు తప్పడం లేదు. ప్రధానంగా రైతులకు ఎరువులు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా రైతులు 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ఇం దుకోసం 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంది. అయితే వ్యవసాయశాఖ అధి కారులు ఈ సీజన్‌లో ఇప్పటి వరకు కేవలం 8,500 మెట్రిక్ టన్నుల యూరియాను అందిం చినట్లు చెబుతున్నారు. రైతులకు 27,500 మెట్రి క్ టన్నుల యూరియా ఇంకా కావాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రైవేటు వ్యాపారులు 17,500 టన్నులు విక్రయించినట్లు తెలుస్తుంది. అయిన ప్పటికీ మరో 1500 మెట్రిక్ టన్నులు యూరియా అన్నదాతలకు అవసర మవుతోం ది. ఈ సీజన్‌లో పంట చివరి దశకు చేరుకుంది. ఈ సమయంలో పంటకు వేయాల్సిన యూరియా కోసం రైతులు నానా తిప్పలు పడు తున్నారు. సాధారణంగా యూరియా బస్తా రూ.266.50కి విక్రయించాల్సిఉంది. అయితే కొందరు ప్రైవేటు వ్యాపారులు సిండికేట్ అయ్యారు. దీంతో బస్తా యూరియాను రూ. 285 నుంచి రూ.300కు విక్రయిస్తున్నట్లు తెలు స్తోంది. ఇతర ఎరువులు అంతంత మాత్రంగానే ఈ ఏడాది అందించారు. దీంతో రైతులు నానా తిప్పలు పడుతున్నారు.

నేడు కలెక్టర్‌ను కలవనున్న భూమన




ఎరువుల కొరత అంశంపై సోమవారం కలెక్ట రేట్‌లో కలెక్టర్ వెంక టేశ్వర్‌ను వైఎస్సార్ సీపీ చిత్తూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి కలవనున్నారు. ఎరువుల సమ స్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయనున్నారు. లేదంటే ఎరువుల కొరతపై పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ పోరాటాలు చేయ నున్నారు. ఆయనతోపాటు పార్టీ నేతలు సోమవారం కలెక్టరేట్‌కు చేరుకోనున్నారు.

సర్వదర్శనానికి 15 గంటలు

తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి 15 గంటల సమయం పట్టనున్నట్లు అధికారులు తెలిపారు. 20 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. శ్రీవారిని 82,367 మంది భక్తులు దర్శించుకోగా 31,420 మంది భక్తులు తలనీలాలు సమర్పిం చారు. హుండీ ద్వారా భక్తులు రూ.4.28కోట్లు కానుకలు చెల్లించారు.

సర్కారు కోదండం

మేము సంపన్నులం కాదు.. నెలవారీ జీతగాళ్లం.. నెలనెలా వేతనం వస్తేనే మా జీవితం సాగుతుంది..లేదంటే గాడి తప్పు తుంది..ఆ విషయం రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోతోంది.. తమపై బలవంతపు బాధ్యతలు మోపుతోంది..పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్ (పీ4)లో భాగ స్వాములు కావాలని ఒత్తిడి చేస్తోంది. ధని కులు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులను వదిలి తమపై పడుతోంది. పేద కుటుం బాల దత్తత విషయంలో తమను ఇరుకున పెడుతోంది. ఈ నిర్ణయం ఉద్యోగులకు సర్కారు విధిస్తున్న కోదండమేనని ఆవేదన చెందుతున్నారు నిర్బంధ మార్గదర్శకులు.



పీ-4 అంటే:

పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్

జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలు	83,550
ఇప్పటివరకు ముందుకు వచ్చిన మార్గదర్శులు	3,500
దత్తత తీసుకున్న కుటుంబాలు	20,120
ఇంకా దత్తత తీసుకోవాల్సిన కుటుంబాలు	63,430
ఇంకా అవసరమైన మార్గదర్శులు	19 వేలకు పైగా

పీ4 కథ ఇదీ..

రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం బం గారు కుటుంబం పేరుతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎంపిక చేసిన నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం పబ్లిక్, ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్ విధానాన్ని తెరపైకి తీసుకొ చ్చింది. కొన్ని ఎంపిక చేసిన పేదకుటుంబాలను ఎన్నారైలు, అత్యున్నత కుటుంబాలు, ప్రముఖ వ్యాపారవేత్తలు, ఆసక్తి ఉన్న జిల్లా స్థాయి అధి కారులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభు త్వం భావిస్తోంది. అలా దత్తత తీసుకున్న కుటుం బాల సాధకబాధలు తీర్చడం, ఆర్థిక స్వావలం బన కల్పించడం, పలు రంగాలల్లో ఉపాధి అవకా శాలు కల్పించడం, వారి జీవన ప్రమాణ స్థాయిని పెంచడం, ఇతరుల నుంచి సహాయసహకారాలు అందించేందుకు చొరవ తీసుకోవడమే పీ4 బం గారు కుటుంబాల ప్రధాన లక్ష్యం.

కుటుంబాలను దత్తత తీసుకోవాలంటూ వేధింపులు

- బలవంతంగా రుద్దుతున్న ప్రభుత్వం
- ప్రభుత్వ అనుబంధ సంస్థలదీ అదే పరిస్థితి
- తలలు పట్టుకుంటున్న అధికారులు
- చేతులెత్తేసిన ప్రజాప్రతినిధులు
- టీడీపీ సానుభూతి పరులనే ఎంపిక చేస్తున్నట్లు విమర్శలు

తిరుపతి తుడా: ప్రజాసంక్షేమం..అభివృద్ధి నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకునేందుకు ఎత్తులు వేస్తోంది. అత్త సొమ్ము అల్లుడు దానం చందాన పేదరిక నిర్మూలన పేరుతో కొత్తడ్రామకు తెరలేపిం ది. పేద ప్రజలకు ప్రభుత్వం చేయాల్సింది చేయక పోగా ఆ బాధ్యతలను అధికారులు, ప్రభుత్వ అను బంధ సంస్థలకు అప్పగించింది. బంగారు కుటుం బాలను దత్తత తీసుకోవాలంటూ ఉన్నతాధికారుల మెడపై కత్తిపెట్టి ఒప్పించే ప్రయత్నం చేస్తోంది. ప్రతిరోజూ రాష్ట్రస్థాయి అధికారులు.. జిల్లా, మండ ల స్థాయి అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. తా ము ఉద్యోగాలు చేయాలా? లేక ఎంపిక చేసుకున్న కుటుంబాల చుట్టూ తిరగాలా? అంటూ అధికా రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బలవంతంగా కుటుంబాలను దత్తత తీసుకుని తీరాల్సిందేనంటూ హెచ్చరికలు జారీ చేస్తుండడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. శృతి మించి తమకు కుటుంబాల సంఖ్యను అప్పగిస్తూ మానసికంగా వేధిస్తున్నారంటూ లోలోన మదనపడుతున్నారు. తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఎవ రిస్థాయిలో వారు తికమక పడుతున్నారు. ప్రభు త్వం మాత్రం టార్గెట్ విధించి ఇన్ని కుటుంబాలను దత్తత తీసుకోవాల్సిందేనంటూ వేధింపులకు దిగు తోంది.

బలవంతంగా రుద్దుతున్న ప్రభుత్వం

నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవాలం టూ ప్రభుత్వం ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడి తెస్తోం ది. బంగారు కుటుంబాల బాధ్యతలను చేప ట్టాలంటూ జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు పంచాయతీ స్థాయి ఉద్యోగులపై బలవం తంగా రుద్దుతున్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం చేయాల్సింది చేయకపోగా బం గారు కుటుంబం పేరుతో అధికారుల మెడకు చుట్టుతున్నారు. కచ్చితంగా ప్రతి అధికారి రెండు నుంచి ఐదు కుటుంబాలను దత్తత తీసుకోవాలం టూ టార్గెట్ ఇచ్చారు. ఇప్పటికే సర్వేలు, రివ్యూలు, ఇతర ప్రభుత్వ టార్గెట్లతో తలమునక లైన అధికారులకు బంగారు కుటుంబాల కార్యక్రమం తలనొప్పిగా మారింది. వారు దత్తత తీసుకోవడంతో పాటు తమ పరిధిలోని అధికా రులు, వ్యాపారస్తులకు అప్పగించేందుకు వెంట పడుతున్నారు. దీంతో అధికారులపై ఒత్తిడి పెరు గుతోంది. తాము చేయాల్సిన పనికాకుండా ప్రభుత్వం చేసే పనులను సైతం ఉద్యోగులకు అప్పగించడం సరైన విధానం కాదని పలువురు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు వారి పరిధిలోని కిందిస్థాయి అధికారులపై అప్పగింతలను బలవంతంగా రుద్దుతున్నారు. ఇక మండల స్థాయి అధికా రులపై తీవ్ర ఒత్తిడి ఉంది. ఉద్యోగాలు వదిలి ఈ పనులపైనే పరుగులు పెట్టాల్సిన దుస్థితిపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

19 వేల మంది మార్గదర్శకులు అవసరం

తిరుపతి జిల్లాలో బంగారు కుటుంబాల గుర్తిం పు, పీ4 అమలు బాధ్యతను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ క్రమంలో వివిధ ప్రమాణాల ఆధారంగా జిల్లా వ్యాప్తంగా 83,550మంది నిరుపేద కుటుంబా లను పీ4 కోసం ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ఈ కుటుంబాలను దత్తత తీసుకోవాలంటే దాదాపు 22 వేల మందికిపైగా మార్గదర్శకులు అవసరం ఉంటుంది. అయితే ప్రస్తుతానికి 3,500 మంది మార్గదర్శకులను అతికష్టం మీద ఎంపిక చేశారు. మరో 19 వేల మంది దత్తత తీసుకునే మార్గద ర్శకులు అవసరం ఉంది. ఇందుకోసం అధికా రులు మండల స్థాయి అధికారులపై సైతం తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు. కనీసం రెండు మూడు కుటుంబాలనైనా దత్తత తీసుకోవాలంటూ బల వంతం చేస్తుండడంతో ఉద్యోగులు అయోమ యంలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

అంతా టీడీపీ సానుభూతి పరులేనా?

నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు నిర్వహిస్తున్న పీ4 కార్యక్రమం అంతా అధికారపార్టీ సానుభూతి పరుల కోసమే నిర్వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బంగారు కుటుం బాల కోసం ఎంపిక చేసిన కుటుంబాలు టీడీపీకి అనుకూలంగా ఉన్న వారేనని గుసగుసలు వినిపిస్తు న్నాయి. సామాజిక, ఆర్థిక స్థితిగతులు, కుటుంబ అవసరాలు, జీవన ప్రమాణాలు, ఆరోగ్య సమస్యలు, పిల్లల చదువులు తదితర అంశాల ఆధారంగా పీ4కి కుటుంబాలను ఎంపిక చేయాల్సి ఉంది. కానీ టీడీపీ స్థానిక నేతలు, వారి అనుచ రులు సూచించిన కుటుంబాలనే బంగారు కుటుం బాల జాబితాలో చేర్చినట్లు ప్రతిపక్ష పార్టీలు విమ ర్శిస్తున్నాయి. కుటుంబాల ఎంపికలో పారదర్శకత పాటించలేదని, ప్రధానంగా టీడీపీకి అనుకూలంగా ఉన్న కుటుంబాలనే ఎంపిక చేశారని దుమ్మెత్తి పోస్తున్నారు. భవిష్యత్తులో ఓటు బ్యాంకును బలో పేతం చేసుకోవడమే పీ4 లక్ష్యం అని అధికారులు సైతం భావిస్తున్నారు.

చేతులెత్తేసిన ప్రజాప్రతినిధులు

ప్రభుత్వం చేపట్టిన పీ4 ప్రక్రియ చేపట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రభుత్వం ఆ దిశగా ఒక్కో ఎమ్మెల్యేకి 100 కుటుంబాలు, ఎంపీకి 500 కుటుంబాలు అప్పగించి, నిరుపేద కుటుంబాల బాధ్యతలను మీరే చూసుకోవాలని చెప్పాల్సి ఉండగా, ప్రభుత్వం మాత్రం ప్రజా ప్రతినిధుల జోలికి వెళ్లకుండా ఆ భారాన్ని ఉద్యోగులు, అధికారులపై మోపుతోంది. ప్రభు త్వం నుంచి ప్రజాప్రతినిధులకు ఈ కార్యక్రమం పై కనీస ఒత్తిడి లేకపోవడంతో తమకు సంబం ధం లేదన్నట్లు చేతులెత్తేశారు. దీంతో దత్తత బాధ్యత అంతా అధికారులపై పడుతోంది.

దయనీయంగా టీచర్ల పరిస్థితి

ప్రభుత్వం ఇచ్చే జీతాలపైనే ఆధారపడే టీచర్లకు పీ4 కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలంటూ విద్యాశాఖ నుంచి ఒత్తిడి తెస్తున్నారు. ప్రతి టీచర్ కనీసం రెండు, మూడు కుటుంబాలను దత్తత తీసుకునేలా అధికారులు పావులు కలుపుతున్నారు. దీనిపై టీచర్లు భగ్గుమంటున్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పాలా? లేక ఇతర పనులు చేయాలా? అంటూ మండిపడుతున్నారు.

అనుబంధ సంస్థలదీ అదే పరిస్థితి..

పీ4 ఎఫెక్ట్ ప్రభుత్వ అనుబంధ సంస్థలపై మరింత భారం పడుతోంది. భయపెట్టి మార్గద ర్శకులుగా ఉండాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. దీంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల నిర్వాహకులకు భారం తప్పడం లేదు. అలానే పెట్రోల్ బంక్ యజమానులు, గ్యాస్ డీలర్లపై ఎక్కువ కుటుంబాలను అప్పగించేందుకు ప్ర భుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఒక్కొక్కరు 50 కుటుంబాలకు తగ్గకుండా దత్తత తీసుకో వాలంటూ వేధింపులకు గురి చేస్తున్నారు. తమకు అప్పగించిన పనులను సకాలంలో చక్క బెట్టడమే భారంగా ఉంటే దత్తత తీసుకున్న కుటుంబాల బాగోగులను చూడడం ఎలా సాధ్యమవుతుందంటూ లోలోన మదన పడు తున్నారు.

సచివాలయ ఉద్యోగులకూ తప్పని తిప్పలు

వార్డు సచివాలయ ఉద్యోగులు కూడా నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఉన్నతాధికా రుల నుంచి అనధికారిక ఆదేశాలు అమలవుతు న్నాయి. ప్రతి సచివాలయ కార్యదర్శి కనీసం ఒకరి ద్దరినైనా దత్తత తీసుకోవాల్సిందే అంటూ బలవం తం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా దత్తత తీసు కునే మార్గదర్శకులను సైతం వెతికి పట్టాలనే వేధిం పులు కూడా మొదలయ్యాయి. క్షేత్రస్థాయిలో పర్య టించి మార్గదర్శకులను చూడాల్సిన పనులను అప్ప గించారు. వివిధ సర్వేలు, సమీక్షలు, వీడియో, టెలీ కాన్ఫరెన్స్ లతో ఇప్పటికే సతమతం అవుతున్న సచివాలయ ఉద్యోగులు కిందిస్థాయి సిబ్బందికి పీ4 మరింత ఒత్తిడి తెచ్చిపెట్టింది. సచి వాలయ ఉద్యోగులు రూ.30 వేలు, కింది స్థాయిలో ఉద్యోగులు రూ.40 వేల లోపు వేతనాలు తీసుకుం టున్నారు. ఇలాంటి ఉద్యోగులు కూడా కుటుంబా లను దత్తత తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. ఉద్యో గులకు బంగారు కుటుంబం చేయడం సాధ్యమేనా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అదనం రాక.. తిప్పలు తప్పక..!

నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించిన ట్లుంది కూటమి సర్కారు పరిస్థితి. కార్డు లున్న చోటే బియ్యం నిబంధన.. చౌక దుకా ణాలకు స్థానికేతరుల కోసం అదనపు బియ్యం కేటాయింపు రద్దుతో స్థానికేతరులు రేషన్ కోసం ఇక్కట్లు పడుతున్నారు. దీన్ని ఆసరా తీసుకుని డీలర్లు చేతివాటం ప్రదర్శి స్తున్నారు. పేదలు సరుకులు అందక పస్తు లుండాల్సిన స్థితి నెలకొంది.



గతంలో ఇంటి వద్దకే వెళ్లి బియ్యం సరఫరా చేస్తున్న ఎండీయూ వాహనం (ఫైల్)

కార్డులున్న చోటే బియ్యం

- పక్క షాపులో ఇవ్వని డీలర్లు
- ఆగస్టు నుంచి డీలర్లకు అలాట్‌మెంట్ బియ్యమే



స్థానికేతరులకు బియ్యం ఇవ్వాలని సివిల్ సప్లై జిల్లా కార్యాలయం వద్ద సీపీఎం నేతల నిరసన(ఫైల్)

తిరుపతి అర్బన్: ఇక కార్డులున్న చోటే బియ్యం అనే కొత్త నిబంధనతో పేదలకు కష్టాలు తప్పవు. రాష్ట్రంలోని ఏ రేషన్ డీలర్ వద్దనైనా నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటును 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కల్పిం చారు. ఇందుకోసం డీలర్‌కు అడిషనల్‌గా 10 శాతం బియ్యం ఇచ్చేవారు. డీలర్ స్థానికేతరులైన రేషన్ కార్డుదారులు వస్తే బియ్యం ఇచ్చి, మిగిలిన బియ్యాన్ని సివిల్ సప్లయి అధికారులకు చూపించే వారు. దీంతో స్థానిక రేషన్‌కార్డుదారులకే కాకుండా స్థానికేతర రేషన్‌కార్డుదారులకు సరుకులు తీసుకోవ డానికి ఇబ్బందులు ఉండేవి కాదు.

ఆగస్టు నుంచి 10 శాతం కట్

ఆగస్టు నుంచి రేషన్ డీలర్లకు అడిషనల్‌గా ఇస్తున్న 10 శాతం బియ్యాన్ని కట్ చేశారు. దీంతో 90 శాతం రేషన్ డీలర్లు తమ షాపు పరిధిలోని కార్డుదా రులకు మాత్రమే బియ్యం ఇస్తున్నారు. ఇతర ప్రాం తాల నుంచి బియ్యం కోసం తమ షాపునకు వస్తే అడిషనల్‌గా ఇస్తున్న 10 శాతం బియ్యాన్ని కూటమి సర్కార్ ఆపివేసిందని, స్థానికేతరులకు బియ్యం ఇవ్వలేమని తేల్చిచెప్పేస్తున్నారు. దీంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు.

34 మండలాలు ముగ్గురే సివిల్ సప్లై డీటీలు

జిల్లాలో 34 మండలాలుంటే కేవలం మూడు మం డలాలకు మాత్రమే సివిల్ సప్లై డీటీలు ఉన్నారు. మిగిలిన 31 మండలాలకు డీటీలు లేరు. దీంతో డీలర్ల పనితీరును చూసే అధికారే కరువయ్యారు. దీంతో డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు జిల్లాలో 1,457 రేషన్ దుకాణాలుండగా 167 చోట్ల డీలర్లు లేరు. సమీపంలోని పక్క డీలర్‌కి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. దీంతో సరు కుల పంపిణీ ప్రశ్నార్థకంగా మారింది.

ఎండీయూ వాహనాలు రద్దు...

వైఎస్సార్‌సీపీ సర్కార్‌లో ఐదేళ్లపాటు ఎండీయూ వాహనాల ద్వారా నేరుగా ఇంటికే వచ్చి కార్డుదారు లకు సరుకులు ఇచ్చేవారు. అయితే కూటమి సర్కార్‌లో జిల్లాలోని 369 ఎండీయూ వాహనా లను రద్దు చేశారు. డీలర్ వద్దకే వెళ్లి సరుకులు తీసుకోవాలనే నిబంధన పెట్టారు.

డీలర్లకు బంపర్ ఆఫర్

అర్బన్ ప్రాంతాల్లో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాకు చెందిన పేదలు భవన నిర్మాణ కార్మికు లుగా జిల్లాకు పెద్ద సంఖ్య వచ్చి ఉన్నారు. వీరు రేషన్ డీలర్ వద్దకు వెళ్లి బియ్యం ఇవ్వమని అడగ్గా స్థానికేతరులకు ఇవ్వడం కుదరని చెప్ప డంతో తమకు వచ్చే బియ్యంలో ఒక కేజీ తగ్గిం చి ఇవ్వమని కోరుతున్నారు. దీంతో డీలర్లు స్థానికేతరులైన వారికి బియ్యం తగ్గించి ఇస్తు న్నారు. చివరిగా వచ్చే స్థానికులకు బియ్యం ఇవ్వడం లేదు. ఇటీవల ఈ అంశంపై సీపీఎం నేతలు జిల్లా సివిల్ సప్లై అధికారుల వద్ద నిర సన వ్యక్తం చేశారు.

విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల వారికే ప్రాధాన్యత



స్థానికంగా ఉన్న కార్డుదా రులకు కాకుండా విజయ నగరం, శ్రీకాకుళం జి ల్లాలకు చెందిన కార్డు దారులకే డీలర్లు ప్రాధా న్యత ఇస్తున్నారు. ఆ రెండు జిల్లాలకు చెందిన వారు బియ్యాన్ని డీలర్‌కే అమ్మేస్తున్నారా? లేదా బియ్యాన్ని తగ్గించి తీసుకుంటున్నారో తెలి యడం లేదు. స్థానికంగా ఉన్న మాకు బియ్యం ఇవ్వడానికి స్టాక్ లేదని చెప్పేస్తున్నారు.

– పుష్పమ్మ, తిరుపతి

ఏ దుకాణంలోనైనా సరుకులు ఇవ్వాలి



ఆన్‌లైన్ వ్యవస్థ ఉన్న నేప థ్యంలో రేషన్‌కార్డుదారుడు రాష్ట్రంలో తమకు అనుకూ లంగా ఉన్న చౌక దుకాణా నికి వెళితే సరుకులు ఇవ్వాల్సి ఉంది. అలాకాకుండా డీలర్లు స్థానికులకే ఇస్తామని చెప్పడం సరికాదు. కూటమి సర్కార్‌లో కొత్తగా పెట్టే రూల్స్ అందరికీ ఆమోదయోగ్యం ఉండాలే తప్ప...ఇబ్బందిగా ఉండకూడదు.

–అంకయ్య, శ్రీకాళహస్తి మండలం

అందరికీ బియ్యం ఇవ్వాలి



బియ్యం కోసం డీలర్ వద్దకు వచ్చే ప్రతి కార్డుదారునికి బి య్యం ఇవ్వాలని ఆదేశాలు ఇ చ్చాం. 10 శాతం బియ్యాన్ని అ దనంగా ఇవ్వాల్సిన అవసరం లేదు. వారికి ఇచ్చిన బియ్యం అయిపోతే, స్టాక్ లేకుంటే పౌరసరఫరాల శాఖ అ ధికారులకు సమాచారం ఇస్తే మళ్లీ గోడౌన్ నుంచి బి య్యం పంపుతాం. త్వరలో అన్ని మండలాలకు సివిల్ సప్లై డీడీలను నియమిస్తాం.

– శేషాచలంరాజు, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి

అందరికీ కార్డులు ఇవ్వాలి



రేషన్‌కార్డు కోసం దరఖా స్తు చేసుకున్న అందరికీ కార్డులు ఇవ్వాలని కోరుతున్నాం. కొత్తగా ఇప్పటివరకు జిల్లాలో 60వేల మంది రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తుంది. వారికి న్యాయం చేయాలని కోరు తున్నాం. పౌరసరఫరాల శాఖను గాడిలో పెట్టడా నికి అధికారుల పర్యవేక్షణ చాలా అవసరం అని భావిస్తున్నాం.

- డీపీ యాదవ్, డక్కిలి మండలం

అదనపు బియ్యం రద్దు ఏమిటి?



2009 నుంచి అదనంగా ఇస్తున్న 10 శాతం బియ్యాన్ని రద్దు చేయడం ఏమిటి? అదనంగా 10 శాతం బియ్యం ఇవ్వడం ద్వారా డీలర్లు ఎవరూ తమ షాపునకు వచ్చిన స్థానికేతరులకు బియ్యం ఇవ్వడానికి వీలుంటుంది. ఒకటి నుంచి 15వ తేదీ వరకు సరుకులు ఇచ్చిన తర్వాత మిగులు బియ్యాన్ని చూపుతారు. దాంతో ఎవరికీ ఇబ్బం దులు ఉండవు.

-శ్రీనివాసులు, వాకాడు మండలం

నేడు పీజీఆర్ఎస్


తిరుపతి అర్బన్: కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమాన్ని చేపట్టనున్నారు. అయితే మండల స్థాయి, డివిజన్ స్థాయిలోని అధికారులు తప్పకుండా ప్రతి సోమవారం గ్రీవెన్స్ నిర్వహించాలని జిల్లా అధికా రులు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లాకు చెందిన ప్రతి విభాగానికి చెందిన అధికా రులు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌కు హాజ రుకావాల్సి ఉంది.

కలగా.. కల్పనగా..!

తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు కలగా కల్పనగా మిగిలిపోయింది. రైల్వే డివిజన్ కోసం తిరుపతి ఎంపీ గురుమూర్తి కృషి చేసినా ఫలితం దక్కలేదు. దీంతో ప్రయాణి కులు, స్థానికుల ఆశలు అడియాసలయ్యాయి.

బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు లేనట్టే!

- రైల్వే బోర్డు కీలక నిర్ణయం
- సాధ్యం కాదంటూ ఎంపీ గురుమూర్తికి లేఖ
- కలగా మిగిలిపోనున్న ప్రయాణికుల ఆశలు



1. New Balaji Railway Division at Tirupati.

New divisions on Indian Railways are set up keeping in view factors like size, workload, accessibility, traffic pattern and other operating/administrative requirements, etc. consistent with the needs of economy and efficiency. Further, this issue has also been examined in the past by Senior Administrative Grade level committees in the Ministry of Railways from various aspects of railway working. These committees have also not recommended formation of new division at Tirupati. Therefore, the proposal of setting up of new Balaji railway division at Tirupati, when examined in the light of above has not been found feasible.

2. Third railway line between Renigunta and Gudur.

3rd Line between Renigunta to Gudur (83.17 Km) has been sanctioned on 03.10.2024 at cost of Rs.877.34 Cr. This project has been declared as Special Railway Project on 25.06.2024. Land acquisition is in progress and work will be taken up after land acquisition.

రైల్వే బోర్డు చైర్మన్ నుంచి తిరుపతి ఎంపీ గురుమూర్తికి చేరిన లేఖ సారాంశం కాపీ

తిరుపతి అన్నమయ్యసర్కిల్: తిరుపతిలో రైల్వే డివి జన్ ఏర్పాటు ఇక లేనట్టే. తాజాగా రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతిలో రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కొంతకాలంగా వినిపి స్తోంది. ఎంపీ గురుమూర్తి కూడా పలుసార్లు రైల్వే బోర్డు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. పార్లమెంట్ సమావేశాల్లోనూ తిరుపతి రైల్వే డివిజన్ ఏర్పాటు అం శాన్ని ప్రస్తావించారు. ఈ క్రమంలోనే రైల్వే డివిజన్ ఏర్పాటుపై రైల్వేబోర్డు స్పందించింది. ఈ మేరకు తిరుపతి ఎంపీ గురుమూర్తికి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ లేఖ రాశారు. ఈ లేఖపై తిరుపతిలో కొత్త రైల్వే డివిజ న్ ఏర్పాటు సాధ్యం కాదని, రైల్వే బోర్డు చైర్మన్ స్పష్టం చేశారు. రైల్వే డివిజన్ ఏర్పాటుకు ఫీజబులిటీ లేదన్న రైల్వే బోర్డు గతంలోనూ కొన్ని కమిటీలు ఈ విషయం పై ఎలాంటి సిఫార్సులు చేయలేదని పేర్కొంది.

ప్రయాణికుల ఆశలపై నీళ్లు


బాలాజీ రైల్వే డివిజన్ పేరుతో తిరుపతిలో నూతన



తిరుపతి రైల్వేస్టేషన్

రైల్వే డివిజన్ ఏర్పాటుపై ప్రయాణికులు పెట్టుకున్న ఆశలపై రైల్వేబోర్డు నీళ్లు చల్లింది. తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో ఇక్కడి నుంచి నిత్యం చెన్నై, విజ యవాడ, హైదరాబాద్, బెంగళూరు, ముంబై న్యూఢిల్లీ తదితర ప్రాంతాలకు రైళ్లు నడుస్తాయి. ఈ నేపథ్యంలో తిరుపతి రైల్వేస్టేషన్‌కు శ్రీవారి భక్తులతోపాటు అత్య ధిక సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. ఈ క్రమం లో తిరుపతిని రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేయాలని స్థానికులతోపాటు ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయంపైనే పలుసార్లు ఎంపీలు గురుమూర్తి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేస్తూ వచ్చారు.

రైల్వే అభివృద్ధికి కృషి



తిరుపతి పార్లమెంట్ పరిధి లో రైల్వేస్టేషన్ల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా. ఈ క్రమంలో తిరుపతి రైల్వేస్టేష న్‌లో రూ.300 కోట్లతో రెండేళ్ల కిందట అభివృద్ధి ప నులు చేపట్టిన విషయం తెలిసిందే. తిరుపతి నగర పరిధిలోని రేణిగుంట మార్గంలో రెండు రైల్వే అండ ర్ బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాను. అలాగే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పాత తిరుచా నూరు మార్గంలో ప్రజల సౌకర్యార్థం రాకపోకలకు వీలుగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జి, రాయల చెరువు రోడ్డు లోని రైల్వే అండర్ బ్రిడ్జి విస్తరణకు కృషి చేశాను. బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు చేసిన కృషిపై రైల్వే బోర్డు నుంచి ప్రతికూలంగా స్పందించిన తీరు సీమ వాసుల ఆశలకు అడ్డుకట్ట పడింది.

– మద్దెల గురుమూర్తి, ఎంపీ, తిరుపతి

క్లుప్తంగా

ఎర్ర చందనం స్మగ్లర్ అరెస్టు



ఎర్రచందనంతోపాటు స్మగ్లర్‌ను అరెస్టు చూపుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

తిరుపతి మంగళం : అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం స్వాధీనం చేసుకుని, స్మగ్లర్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ జి.బాలిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి టీమ్ స్థానిక ఎఫ్‌బీఓ లింగా నాయక్‌తో కలసి శనివారం రాత్రి నుంచి కడప జిల్లా ఖాజీపేట పరిధిలో కూంబింగ్ చేపట్టారు. పత్తూరు సమాధులు వద్ద ఒక కారులో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టడంతో పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఒక స్మగ్లర్‌ను పట్టుకున్నారు. అతడు తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతడి నుంచి 9 ఎర్రచందనం దుంగలతోపాటు కారును స్వాధీనం చేసుకున్నారు. అతడిని దుంగలతో పాటు, తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం రాజు ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

6 నుంచి తొండమాన్‌పురం వెంకన్న పవిత్రోత్సవాలు

తిరుపతి అన్నమయ్యసర్కిల్: శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆదివారం టీటీడీ పీఆర్వో ఓ ప్రకటన విడుదల చేశారు. 6వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణంతో పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 7వ తేదీ ఉదయం పవిత్ర ప్రతిష్ఠ, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, 8న ఉదయం పవిత్ర సమర్పణ, సాయంత్రం చతుష్టానార్చన నిర్వహించనున్నారు. 9న ఉదయం మహా పూర్ణాహుతి, పవిత్ర వితరణ, స్నపనతిరుమంజనం, చక్రస్నానంతో పవిత్రోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. అనంతరం సాయంత్రం ప్రాకార ఉత్సవం, ఆస్థానం చేపడతారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

వేణుగోపాలస్వామివారి తెప్పోత్సవాలు

కార్వేటినగరంలోని రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు తెప్పోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆదివారం టీటీడీ పీఆర్వో ఓ ప్రకటన విడుదల చేశారు. 6న సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి, 7, 8వ తేదీల్లో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు తెప్పలపై విహరించనున్నారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5 నుంచి 6.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు చేపట్టనున్నారు.

అసమర్థ పాలనకు నిదర్శనం

- ప్రభుత్వ హాస్టళ్లను నిర్వీర్యం చేసేందుకు కూటమి కుట్ర
- విద్యార్థి సంఘాలపై ఆంక్షలు విధించడం దారుణం



ఎమ్మార్‌పల్లి సర్కిల్‌లో నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తిరుపతి సిటీ: కూటమి సర్కారు అసమర్థ పాలన బట్టబయలవుతోంది. ఇందులో భాగంగానే విద్యార్థులపై తన వితండవాదాన్ని రుద్దుతోంది. ప్రభుత్వ హాస్టళ్లలోకి, పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలకు అనుమతి నిరాకరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదివారం ఎమ్మార్‌పల్లిలో నిరసన ర్యాలీ చేశారు. వసతి గృహాల్లో తమ వైఫల్యాల్ని బయటకు పొక్కనీయకుండా బ్రేక్ వేయాలనే లక్ష్యంతో విద్యార్థి సంఘాలను విద్యాసంస్థల్లోనికి అనుమతించకూడదని జిల్లా అధికారులకు కూటమి సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. ఆరుబయట ఆత్మగౌరవం, పెచ్చులూడుతున్న భవనాలు, పడకేసిన పారిశుద్ధ్యం, కటిక నేల పట్టుపాన్పు, పౌష్టికాహార లేమితో విద్యార్థులు అవస్థ పడుతున్న వాస్తవాలను వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులతోపాటు పలు విద్యార్థి సంఘాలు వెలుగులోకి తెచ్చాయి. దీంతో వాస్తవాలను బయట పెడతారా? అంటూ ప్రభుత్వం విద్యార్థి సంఘాలకు అనుమతి ఇవ్వరాదంటూ అధికారులకు హుకుం జారీ చేసింది.

భగ్గుమన్న విద్యార్థి లోకం

ప్రభుత్వ ఆంక్షలపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తిరుపతి ఎమ్మార్‌పల్లి సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రతులను తగులబెట్టి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పాలన చేతకాపోగా ప్రశ్నించి వారిపై కక్ష్యసాధింపు చర్యలు తీసుకోవడం అసమర్థపాలనకు నిదర్శనమని మండిపడ్డారు. తక్షణం ఆ ఉత్తర్వులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలతో ప్రభుత్వం మెడలు వంచక తప్పదని హెచ్చరించారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఆంక్షలు విధిస్తారా!



పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో మౌళిక వసతులపై విద్యార్థి లోకం గళమెత్తితే ప్రభుత్వం తప్పుగా భావించి ఆంక్షలు విధించడం దారుణం. ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్స్‌లో మనుషులు నివాసముండే పరిస్థితి లేదు. అత్యంత దారుణంగా వసతల లేమితో, నాసిరకం ఆహారంతో విద్యార్థులు నరకకూపంలో జీవిస్తున్నారు. వీటిపై విద్యార్థుల సంఘాలు ప్రశ్నిస్తే వారిపై కక్ష్య సాధింపు చర్యలు దిగడం, పాఠశాలలోకి అనుమతులు ఇవ్వదని అధికారులకు హుకుం జారీ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. వెంటనే ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని లేదంటే పోరాటాలకు సిద్ధమవుతాం.

–ఆర్ ఆష, పీడీఎస్ఓ జిల్లా కార్యదర్శి, తిరుపతి

విద్యార్థి సంఘాలపై కక్ష్య సాధింపు ప్రమాదకరం



ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు ప్రజాస్వామానికి గొడ్డలిపెట్టు వంటివి. విద్యార్థి సంఘాలు విద్య వ్యవస్థలోని లోపాలు, సమస్యలపై ప్రశ్నించకపోతే పాఠశాలలు, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ హాస్టల్స్ అత్యంత దారుణంగా తయారవుతాయి. విద్యార్థుల నోరు మూయిస్తే పరిస్థితి దారుణంగా ఉంటుంది. ప్రభుత్వ మనుగడ సైతం కష్టమయ్యే పరిస్థితి నెలకొంటుంది. విద్యావ్యవస్థను కాపాడుతోంది కేవల విద్యార్థి సంఘాలే అని చెప్పవచ్చు.

– సంపూర్ణమ్మ, విశ్రాంత అధ్యాపకులు, తిరుపతి

విద్యార్థి సంఘాలతో పెట్టుకోవడం ప్రమాదకరం



కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలలో భాగంగా విద్యార్థుల సమస్యలపై నోరువిప్పే విద్యార్థి సంఘాలపై సైతం తన ప్రతాపాన్ని చూపుతోంది. విద్యార్థి సంఘాలతో పెట్టుకుంటే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. పాఠశాలలోనూ, వసతిగృహాలలోనూ విద్యార్థులు నరకయాతన పడుతున్నారు. పౌష్టికాహారం అందక, కనీసం నిద్రించేందుకు సదుపాయాలు లేకుండా అరకొర వసతులతో మగ్గుతున్నారు. వీటిపై ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగడం దారుణం. ఆంక్షలు విధించి ఉత్తర్వులు ఇవ్వడంతో ప్రభుత్వం భయపడినట్టు స్పష్టమైంది.

– శివశంకర్ నాయక్, జీఎస్ఎన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు


విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర



రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో విద్యావ్యవస్థ నిర్వీర్యమవుతోంది. వసతి గృహాలు, పాఠశాలలోకి విద్యార్థి సంఘాలకు అనుమతులు లేకుండా కట్టడి చేయడంతోనే కూటమి ప్రభుత్వ కుట్ర తేటతెల్లమైంది. అక్కడ జరుగుతున్న పరిస్థితులను విద్యార్థి సంఘాలు నిలదీయడంతో ప్రభుత్వం ఏమి చేయాలో పాలుపోకుండా ఆంక్షలు విధిస్తూ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. కక్ష్య సాధింపు చర్యలలో భాగంగానే ఇలాంటి దుచర్యలకు పాల్పడుతోంది. బడుగు బలహీన వర్గాలు చదువుకునే ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌ను అభివృద్ధి చేసి, మౌళిక వసతులను కల్పించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేయడం దారుణం.

–రామకృష్ణారెడ్డి, రిటైర్డ్ టీచర్, తిరుపతి

ప్రభుత్వంపై తిరుగుబాటు తథ్యం



కూటమి ప్రభుత్వం వసతిగృహాలు, పాఠశాలలను సర్వనాశనం చేసింది. విద్యార్థి సంఘాలు సంక్షేమ హాస్టళ్లను విజిట్ చేసిన సందర్భంగా ప్రభుత్వం డొల్లతనం బయటపడింది. దీంతో కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతోంది. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లాలోని అన్ని వసతి గృహాలను జల్లెడ పట్టి అక్కడి పరిస్థితులపై జిల్లా అధికారులకు తెలియజేసింది. దీంతో కూటమి సర్కారు ఇలాంటి దారుణమైన ఉత్తర్వులు జారీ చేయడం ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం.–డాక్టర్ బి ఓబుల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు

కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాసే ప్రయత్నమే



ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాసేందుకే విద్యార్థి సంఘాలపై ఆంక్షలు విధించింది. రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోంది. పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర జరుగుతోంది. విద్యార్థి సంఘాలను పాఠశాలలు, వసతిగృహాల్లోకి అనుమతించకుండా చేయడమంటే అవినీతిని ప్రోత్సహించడమే. వెంటనే ఉత్తర్వులను వెనక్కి తీసుకకపోతే విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

–రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, తిరుపతి

ఆంక్షలతో ఉద్యమాలను ఆపలేరు!



విద్యార్థి సంఘాలపై కూటమి ప్రభుత్వం ఆంక్షలు విధించడం దారుణం. ఇలాంటి ఆంక్షలతో ఉద్యమాలను ఆపలేరు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటి దుర్మార్గపు నిర్ణయాలు ఏ ప్రభుత్వం తీసుకోలేదు. పాఠశాల విద్యను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నింది. అందులో భాగంగానే ఇలాంటి ఆంక్షలతో ఉత్తర్వులు జారీ చేస్తోంది. పునరాలోచించి ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలి.

–శివారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి

రెండిళ్లల్లో చోరీ

వరదయ్యపాళెం: మండల కేంద్రంలో ఒకే రోజు రాత్రి రెండిళ్లల్లో చోరీ జరిగింది. బాధితులు పోలీసులకిచ్చిన ఫిర్యాదు మేరకు.. వరదయ్యపాళెం మేజర్ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో నివాసముంటున్న విశ్రాంత బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి సుబ్రమణ్యం రాజు కొద్దిరోజుల నుంచి అమెరికాలోని తన కుమార్తె వద్ద ఉంటున్నారు. ఆదివారం ఉదయం బీసీ కాలనీలోని ఆయన ఇంటికి తాళం తీసి ఉండడంతో పక్కనే నివాసముంటున్న వ్యక్తి అనుమానం వచ్చి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారమివ్వడంతో సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నారు. అమెరికాలో ఉన్న ఇంటి యజమాని సుబ్రమణ్యం రాజుతో మాట్లాడి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. అలాగే ఇందిరా నగర్‌లో నివాసముంటున్న ఇరిగేషన్ శాఖ ఏఈ శనివారం రాత్రి తన కుటుంబ సభ్యులతో కలసి కిందింటికి తాళం వేసి పైఅంతస్తులో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు కిందింటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఆదివారం ఉదయం కిందింటి తాళం పగలగొట్టి ఉన్న విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. ఇంటిలోని బీరువాలో ఉంచిన ఐదు సవర్ల బంగారం, రూ.50 వేల నగదు చోరీ చేసినట్లు ఏఈ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.

రెండు బైక్‌లు ఢీ.. ఒకరికి గాయాలు

చిల్లకూరు: మండలంలోని తిరుమల పాల డెయిరీ సమీపంలో ఆదివారం రెండు బైక్‌లు ఎదురెదురుగా వస్తూ ఢీ కొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. పొదలకూరు మండలానికి చెందిన గంగయ్య అనే వ్యక్తి తిరుమల పాల డెయిరీలో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో విధులు ముగించుకుని కోట క్రాస్ రోడ్డు వైపునకు వస్తున్నాడు. అదే మార్గంలో నెల్లూరు నుంచి శ్రీకాళహస్తికి ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వెళుతున్నారు. డెయిరీ సమీపంలో వీరిద్దరి బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో గంగయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. అతడిని స్వర్ణ టోల్ ప్లాజా అంబులెన్స్‌లో గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేజీబీవీ విద్యార్థులను తీర్చిదిద్దాలి

కడప ఎడ్యుకేషన్: కేజీబీవీలలో చదువుతున్న విద్యార్థులను మట్టిలో మాణిక్యాలుగా తీర్చిదిద్దాలని కేజీబీవీల సబ్జెక్టు టీచర్లకు రాష్ట్ర విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దేవరాజు పిలుపునిచ్చారు. ఆదివారం కడప నగర శివార్లలోని గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో జీసీడీఓ దార్ల రూతు ఆరోగ్య మేరీ అధ్యక్షతన రాయలసీమ పరిధిలోని కేజీబీవీల్లో పనిచేసే ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టు టీచర్లకు ఇన్ సర్వీస్ రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణకు రాయలసీమ పరిధిలోని కడప, శ్రీసత్యసాయి, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, కర్నూలు, నంద్యాలతో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాశాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ కేజీబీవీల్లో విద్యనభ్యసించే విద్యార్థులంతా చదువుతోపాటు ఆర్థికంగా వెనుకబడిన వారేనన్నారు. అలాంటి వారికి సేవ చేయడం మన అదృష్టంగా భావించాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించి, వారికి విద్యాబుద్ధులు నేర్పి, అభివృద్ధి బాటలోకి తీసుకొచ్చే వారే నిజమైన ఉపాధ్యాయులన్నారు. సమగ్రశిక్ష ఏపీసీ నిత్యానందరాజులు మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా మరిన్ని కొత్త విషయాలను నేర్చుకుని తరగతి గదిలో విద్యార్థులకు నేర్పించి వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష కార్యాలయ సూపరింటెండెంట్ ప్రేమ కుమారి, సెక్టోరియల్ అధికారి వీరేంద్రరావు, ఏఎస్ఓ సంజీవరెడ్డి, రిసోర్సు పర్సన్లు సమగ్రశిక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు

తిరుపతి ఎడ్యుకేషన్ : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 29న జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడా పోటీలను శాప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు తిరుపతిలోని ఎస్వీయూ క్రీడా మైదానం, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల హాకీ గ్రౌండ్, పాత ఏజీఎస్ కళాశాల మైదానాల్లో అథ్లెటిక్స్, ఆర్చరీ, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, హాకీ, వాలీబాల్ క్రీడల్లో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులు, జట్లకు ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు జోనల్ స్థాయిలో, అక్కడ ప్రతిభ చూపిన జట్లు, క్రీడాకారులకు 16 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు తప్పనిసరిగా జిల్లాకు చెందిన వారై ఉండాలని, అలాగే 22 ఏళ్లలోపు వయస్సున్న వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 90596 06346, 99484 44759 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

పరారీ ఖైదీ అరెస్టు



సబ్‌జైలు నుంచి పారిపోయిన ఖైదీ శ్రీను

సత్యవేడు: సబ్‌జైలు నుంచి ఆదివారం ఉదయం పారిపోయిన ఖైదీ శ్రీనివాసులు అలియాస్ శ్రీను(18)ని పోలీసులు అరెస్టు చేశారు. పిచ్చాటూరు మండలం కారూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు చోరీ కేసులో కొద్ది రోజులుగా సత్యవేడు సబ్‌జైలులో ఉన్నాడు. ఆదివారం ఉదయం కాలకృత్యాలకు అనుమతించిన సమయంలో శ్రీను జైలు గోడ ఎక్కి దూకి పారిపోయాడు. విషయం తెలుసుకున్న జైలు సూపరింటెండెంట్ కరిముల్లా, సత్యవేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ మురళినాయుడు ఆదేశాల మేరకు ఎస్ఐ రామస్వామి బృందంతో కలసి గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం రాత్రి ఖైదీని అరెస్టు చేశారు.

లారీబోల్తా.. డ్రైవర్‌కు గాయాలు



ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న పోలీసులు

చిల్లకూరు: కర్ణాటక నుంచి నెల్లూరుకు వెళుతున్న ఓ లారీ రైటార్ సత్రం సమీపంలో ఆదివారం వేకువ జామున బోల్తా పడిన సంఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నుంచి నెల్లూరుకు శనివారం రాత్రి లోడ్‌తో బయలు దేరిన లారీ వేకువజామున మండలంలోని రైటార్ సత్రం వద్దకు వచ్చే సరికే డ్రైవర్ కునుకు తీయడంతో లారీ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్‌కు గాయాలు కాగా లారీ రోడ్డుకు అడ్డంగా పడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీని పక్కకు తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. దీనిపై లారీ డ్రైవర్‌ను విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఒంటరి ఏనుగు సంచారం

పాకాల: మండలంలోని చింతలవంక, వళ్లివేడు పరిసర ప్రాంతాల్లో ఒంటరి ఏనుగు సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు ఆదివారం గుర్తించారు. వారు మాట్లాడుతూ స్థానిక గ్రామాలతో పాటు కొమ్మిరెడ్డిగారిపల్లి క్రాస్‌రోడ్డు నుంచి కొత్తపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో రాత్రి పూట ప్రయాణం చేయకూడదని సూచనలు చేశారు. రాత్రి సమయాల్లో కాకర్లవారిపల్లి, మొరవపల్లి, పుల్లావాండ్లపల్లి, కొండకిందపల్లి, నడుంపల్లి, పరిసర ప్రాంతాల్లోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రాత్రి సమయాల్లో రైతులు పొలాల వద్ద బస చేయడం, వ్యవసాయ పనులు చేయడం వంటివి చేయకూడదని, చీకటి పడిన తరువాత పొలాల నుంచి ఇంటికి వచ్చేయాలని, ఒంటరి ఏనుగు సంచారంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏనుగు సంచారంపై సమాచారాన్ని 8309255631 నంబర్‌కు తెలియజేయాలని అటవీశాఖ అధికారులు కోరారు.

యువకుడి ఆత్మహత్య



మృతుడు రాజ్‌కుమార్(ఫైల్)

గూడూరురూరల్: రైల్వేస్టేషన్ సమీపంలో ఓ యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జరిగింది. గూడూరు రైల్వే పోలీసుల కథనం మేరకు.. సైదాపురం మండలం తూర్పుపూండ్ల గ్రామానికి చెందిన పొట్లిళ్ల పోలయ్య, వెంకటమ్మ కుమారుడు రాజ్‌కుమార్(26) గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఈ క్రమంలో ఆదివారం రైల్వేస్టేషన్‌లోని ఒకటో నంబర్ ప్లాట్‌ఫారం సమీపంలో న్యూజల్‌పాయ్‌గురి నుంచి చెన్నై వైపు వెళుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడడంతో తల, మొండెం వేరయ్యాయి. మృతుడి వద్ద ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడి మృతి



సుబ్బయ్య మృతదేహం

నాయుడుపేటటౌన్: పట్టణంలోని పాత ట్రెజరీవీధిలో రహదారి వద్ద చింతగుంట సుబ్బయ్య(70) అనుమానాస్పదంగా మృతి చెంది పడి ఉండడాన్ని స్థానికులు ఆదివారం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల కథనం మేరకు.. గుడూరు రూరల్ మండలం చెన్నూరు గ్రామానికి చెందిన సుబ్బయ్య నాయుడుపేట పట్టణంలోని అగ్రహార పేటలో ఉన్న బంధువులను చూసేందుకు శనివారం వచ్చాడు. ఈక్రమంలో పట్టణ పరిధిలోని పాత ట్రెజరీ వీధిలో రోడ్డు పక్కన తీవ్ర గాయాలతో మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. సుబ్బయ్యను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడికి బంధువైన పట్టణానికి చెందిన మాసారం రాధకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి



ప్రమాదంలో మృతి చెందిన భవానిప్రసాద్, గణేష్



గాయపడిన అనిల్





మృతి చెందిన భవానిప్రసాద్, గణేష్(ఫైల్)

దొరవారిసత్రం: స్నేహితులతో కలిసి వాటర్ ఫాల్స్‌కు వెళుతూ ముందు వెళుతున్న లారీని అదుపుతప్పి బైక్ ఢీకొంది. ఈ సంఘటనలో బైక్‌పై ప్రయాణించే ఎల్లంపాటి భవానిప్రసాద్(22), ముదునూరు గణేష్(17) అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు బట్టా అనిల్(20) గాయాలతో బయట పడ్డారు. ఈ ఘటన ఆదివారం పోలిరెడ్డిపాళెం సమీపంలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. నాయుడుపేట మండలం పుదూరు గ్రామానికి చెందిన బాలకృష్ణ, విజయమ్మ దంపతుల కుమారుడు భవానిప్రసాద్, అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, సుబ్బమ్మ దంపతుల సంతానం గణేష్, మరో యువకుడు అనిల్‌తో కలిసి బైక్‌పై వరదయపాళెం మండలం ఉబ్బలమడుగు వాటర్ ఫాల్స్‌కు బయలుదేరారు. దొరవారిసత్రం మండలం పోలిరెడ్డిపాళెం సమీపంలోని భారత్ పెట్రోల్ బంకు వద్ద బైక్ అదుపుతప్పి ముందు వెళుతున్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ బోల్తా పడి భవానిప్రసాద్, గణేష్ అక్కడిక్కడే మృతి చెందారు. అదే బైక్‌పై ఉన్న అనిల్ తీవ్ర గాయాలతో బయట పడగా టోల్ ప్లాజా అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో యువకులు మృతి చెందడంతో పుదూరు గ్రామంలోని రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది. వెంకటేశ్వర్లు, సుబ్బమ్మ దంపతులకు గణేష్ ఏకైక సంతానం కావడంతో వారి వేదన వర్ణనాతీతంగా మారింది. భవానిప్రసాద్ చెన్నైలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజ్‌లో బీటెక్ ద్వితీయ సంవత్సరం, గణేష్ కూడా చెన్నైలోని మరో ఇంజినీరింగ్ కాలేజ్‌లో ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు.

ఐసర్ స్నాతకోత్సవం రేపు



మాట్లాడుతున్న తిరుపతి ఐసర్ డైరెక్టర్ డాక్టర్ సంతాను భట్టాచార్య, చిత్రంలో రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్ సింగ్ కోహ్లీ

ఏర్పేడు: మండలంలోని జంగాలపల్లిలో ఉన్న భారతీయ విజ్ఞాన శిక్షణ, పరిశోధన సంస్థ(ఐసర్) ఆరో స్నాతకోత్సవం మంగళవారం ఐసర్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ విద్యాసంస్థ డైరెక్టర్ డాక్టర్ సంతాను భట్టాచార్య తెలిపారు. ఆదివారం ఆయన ఐసర్‌లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇంద్రప్రీత్ సింగ్ కోహ్లీతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐసర్ ఏర్పడి 10 ఏళ్లు గడిచిందని గుర్తు చేసుకున్నారు. మంగళవారం జరగనున్న ఆరో స్నాతకోత్సవం గొప్పగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో ఐసర్‌లో కోర్సులు పూర్తి చేసిన మొత్తం 255 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేస్తామన్నారు. పట్టాలు అందుకోనున్న విద్యార్థులలో 22 మంది పీహెచ్‌డీ విద్యార్థులు, 8 మంది ఐపీహెచ్‌డీ విద్యార్థులు, ముగ్గురు ఎంఎస్ విద్యార్థులు, 141 మంది బీఎస్–ఎంఎస్ విద్యార్థులు, 69 మంది ప్రొఫెషనల్ మాస్టర్స్ విద్యార్థులు, ఆరుగురు బీఎస్ విద్యార్థులు, మరో ఆరుగురు బీఎస్సీ డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా గోదావరి బయోరిఫైనరీస్ చైర్మన్ సమీర్ సోమైయా, ఐసర్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ఝిల్లుసింగ్ యాదవ్ పాల్గొంటారని చెప్పారు. స్నాతకోత్సవం మంగళవారం ఉదయం 9 గంటలకు ఐజర్‌లోని ఆడిటోరియంలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. 2015లో ఐజర్ ప్రారంభించినప్పుడు తాము కేవలం బీఎస్–ఎంఎస్ కోర్సును మాత్రమే అందించామని, అయితే ప్రస్తుతం ఎన్నో పీహెచ్‌డీ ప్రోగ్రాంలు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

త్వరలో అంతర్జాతీయ రీసెర్చ్ కోర్సు

ఆస్ట్రేలియా మెల్బోర్న్ యూనివర్సిటీ, ఐసర్ సంయుక్తంగా అంతర్జాతీయ రీసెర్చ్ కోర్సును త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. నాలుగేళ్ల ఈ కోర్సులో చేరే విద్యార్థులు రెండేళ్లపాటు ఐసర్‌లో, మరో రెండేళ్లు ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే ఈ ఏడాది నూతనంగా నాలుగేళ్ల బ్యాచులర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఎకనమిక్ అండ్ స్టాటిస్టికల్ సైన్సెస్(బీఎస్- ఈఎస్ఎస్), రెండేళ్ల ఎంఎస్(మాస్టర్స్ బై రీసెర్చ్) కోర్సులను నూతనంగా ప్రారంభించామన్నారు. 2024–25 విద్యా సంవత్సరంలో తమ విద్యార్థులు, బోధనా సిబ్బంది కలసి 210 రీసెర్చ్ పత్రాలను అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారన్నారు. నేచర్ ఇండెక్స్–2025 ర్యాంకింగ్‌లో తిరుపతి ఐసర్ దేశంలోనే 33వ స్థానంలో నిలిచిందన్నారు.